644) పాడి

ప॥ వారివారిసహజపువరుస లివి । కారణము తొల్లే హరికల్పితమిది ॥

చ॥ వేరే విరుద్ధము లేదు వివేకించిచూచితేను । కూరుడై వుండిన మహాసుజ్ఞానికి ।
యేరీతి జూచినాను యేకసమ్మితి లేదు । సారము దెలియరానిసంసారికి ॥

చ॥ సకలభావములును చక్కనయ్యేతోచివుండు । ప్రకటించి నేరిచినప్రౌఢలకును ।
అకటా జగడములే అన్నిటా వెంటనేవచ్చు । వికలులైన మూఢవిచారులకు ॥

చ॥ సేయగలకర్మమెట్లాసేసి తొల్లె ఫలించెను । రాయిదండగల హరిదాసులకును ।
రాయడి బుణ్యపాపాలు రారాపులై యుండు । యేయెడ శ్రీవేంకటేశు నెరగనివారికి ॥